GSTIN-NO:36FKPSI308PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

MEDIA

మెయిన్ : గురువారం- జనవరి 08-2026 పేజీలు : 3

## 28 నుంచే పార్లమెంట్ సమావేశాలు

### -ఫిబ్రవరి ఒకటో తేదీన వార్షిక బడ్జెట్



**టి మీడియా, జనవరి7,ఢిల్లీ బ్యూరో:** పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. రెండువిడతల్లో ఈ సమావేశాలు జరగనున్నాయి. తొలి విడత పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు ఈనెల 28వ తేదీ నుంచి ఫిబ్రవరి 13 వరకు, రెండోవిడత సమావేశాలు మార్చి 9 నుంచి ఏప్రిల్ 2 వరకు జరగనున్నాయి. ఈ మేరకు రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సారథ్యంలోని పార్లమెంటు వ్యవహారాల కేబినెట్ కమిటీ ఆమోదం తెలిపినట్లు సమాచారం.కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఫిబ్రవరి ఒకటో తేదీన ఆదివారం వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టనున్నారు. ఇటీవలికాలంలో కేంద్ర బడ్జెట్‌ను ఆదివారం ప్రవేశపెట్టడం ఇదే మొదటిసారి అని తెలుస్తోంది. ఈనెల 28న పార్లమెంటు ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదిముర్ము ప్రసంగంతో బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. అయితే ఈనెల 29న ప్రభుత్వం ఆర్థిక సర్వేను ప్రవేశపెట్టనుంది.

# ఫోన్ ట్యాపింగ్ మలుపు

### - సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి సిట్ నోటీసుల





**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో :** ఫోన్ ట్యాపింగ్ కేసు కీలక మలుపులు తిరుగుతోంది. దర్యాప్తు ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో ముఖ్య నేతలు తెరపైకి వస్తున్నారు. ఇప్పటి వరకు పోలీస్ అధికారులు, ప్రైవేటు వ్యక్తుల చుట్టే తిరిగిన దర్యాప్తు, తాజాగా ప్రజాప్రతినిధుల వైపు మళ్లింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంల ఏర్పాటైన సిట్ కేసును వేగంగా దర్యాప్తు చేస్తోంది.

**సీఎం రేవంత్ రెడ్డి సోదరుడికి**

ఫోన్ ట్యాపింగ్ కేసులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్ రెడ్డికి సిట్ నోటీసులు ఇచ్చింది. గురువారం ఉదయం హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొంది. ప్రతిపక్ష నేతగా రేవంత్ రెడ్డి ఉన్నప్పుడు కొండల్ రెడ్డి ఫోన్ ట్యాప్ అయినట్లు గుర్తించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో మరికొందరికి సిట్ నోటీసులు ఇచ్చింది.

**బీఆర్ఎస్ నేతలకు నోటీసులు**

ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణలో సిట్ దూకుడు పెంచింది. తాజాగా విచారణకు హాజరుకావాలని ఎమ్మెల్సీ నవీన్ కుమార్ తండ్రి కొండలరావుకు సిట్ నోటీసులు జారీ చేసింది. అతనితో పాటు కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కుమారుడు సందీప్ రావుకు సైతం నోటీసులు జారీ చేసింది. నేడు విచారణకు హాజరు కావల్సి ఉండగా నవీన్ రావు తండ్రి కొండలరావు గైర్హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా తన నివాసంలోనే విచారణకు సిద్ధమని సిట్ అధికారులకు తెలిపారు. ఎమ్మెల్యే మాధవరం కుమారుడు సందీప్ రావు విదేశాల్లో ఉన్నట్లు సిట్?కి తెలిపినట్లు తెలుస్తోంది. వీరితో పాటు మరో ఇద్దరు బీఆర్ఎస్ నేతలకు కూడా సిట్ నోటీసులు ఇచ్చింది. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలకు నోటీసులు ఇచ్చింది. రేపు ఉదయం 11 గంటలకు విచారణకు హాజరుకావాలని నోటీసులు ఇచ్చింది. త్వరలో మరో చార్జిషీట్ దాఖలు చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

**నవీన్ రావు ఇచ్చిన సమాచారం ఆధారంగా**

ఈ కేసు దర్యాప్తులో భాగంగా బీఆర్ఎస్? ఎమ్మెల్సీ నవీన్ రావును జనవరి 4న సిట్ సుదీర్ఘంగా ప్రశ్నించింది. గులాబీ పార్టీ పెద్దలతో ఉన్న ఆర్థిక సంబంధాలపైనా ఆరా తీసింది. దాదాపు 9 గంటల పాటు సాగిన విచారణలో గతంలో బీఆర్ఎస్? పార్టీకి సమకూరిన ఎలక్టోరల్ బాండ్ల అంశంపైనా ప్రశ్నించినట్లు తెలుస్తోంది.

**గతంలో అడిగిన విషయాలనే మరోసారి**

ఆయనకు నోటీస్ ఇచ్చి 2024 సెప్టెంబర్ 24న వాంగ్మూలం నమోదు చేశారు. తాజాగా మరోసారి ఆయన్ని విచారించడం ప్రాధాన్యం సంతరించుకొంది. అప్పటి విచారణలో సరైన సమాచారం లభించలేదనే భావనతోనే సిట్ మరోసారి నవీన్ రావు వాంగ్మూలం నమోదు చేసినట్లు తెలిసింది. గతంలో అడిగిన విషయాలనే మరోసారి సిట్ అధికారులు అడిగారని ఎమ్మెల్సీ నవీన్ రావు తెలిపారు. బయట

మిగతా 2లో

### ఆలయం లో రూ.50 లక్షలు

## వెండి ఆభరణాలు చోరీ



**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో:** కేపిహెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్దార్ పటేల్ నగర్ లోని ఆలయం లో భారీ చోరీ చోటుచేసుకుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోని మూలవిరాట్ కు సంబంధించిన ఆభరణాలను దొంగలు చోరీ చేశారు. సుమారు రూ.50 లక్షలకు పైగా విలువ చేసే 15 తులాల వెండి ఆభరణాలతో పాటు 3 తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుళ్లారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుడిలోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు గుర్తించారు. తెల్లవారుజామున రోజు వారిలానే ఆలయాన్ని తెరిచి పూజ చేసే క్రమంలో గుర్తించిన పూజారులు. వెంటనే కేపి.హెచ్.బి పోలీసులకు సమాచారం అందించారు ఆలయ నిర్వాహకులు. ఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించారు పోలీసులు. ఘటన పైన కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ




### 26 మంది మావోయిస్టులు లొంగుబాటు

**టి మీడియా, జనవరి7, సుక్మా:** ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ ఎదుట 26 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయారు. లొంగిపోయిన ఈ మావోయిస్టులపై మొత్తం రూ. 64 లక్షల రివార్డు ఉందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ చవాన్ మాట్లాడుతూ, మిగిలిన మావోయిస్టులు హింసను విడనాడి, అధికారుల ముందు లొంగిపోయి, సమాజ ప్రధాన స్రవంతిలో కలవాలని విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన వారికి ప్రభుత్వ పునరావాస విధానం కింద అన్ని ప్రయోజనాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

లొంగిపోయిన మావోయిస్టులు పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ బెటాలియన్, సౌత్ బస్తర్ డివిజన్, మాడ్ డివిజన్, ఆంధ్ర-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) డివిజన్‌లో చురుకుగా పనిచేస్తున్నారని, అబుజ్‌మాడ్, సుక్మా, ఒడిశాలోని సమీప ప్రాంతాలలో జరిగిన అనేక హింసాత్మక సంఘటనలలో పాలుపంచుకున్నారని చెప్పారు. వారిలో, కంపెనీ పార్టీ కమిటీ సభ్యురాలైన లాలీ అలియాస్ ముచాకి ఆయతే లఖ్మ (35)పై రూ. 10 లక్షల రివార్డు ఉంది. ఒడిశాలోని కోరాపుట్ రోడ్డులో 2017లో జరిగిన ఐఈడీ పేలుడుతో సహా పలు ప్రధాన సంఘటనలలో ప్రమేయం ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆ పేలుడులో 14 మంది భద్రతా సిబ్బంది మరణించారు. పోలీసుల ప్రకారం, నిరంతర భద్రతా చర్యలు, రాష్ట్ర ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం తమను ప్రభావితం చేశాయని మావోయిస్టులు చెప్పారు. మరో నలుగురు కీలక మావోయిస్టులు-హేమ్లా లఖ్మా (41), ఆస్మిత అలియాస్ కమ్లు సన్ని (20), రాంబటి అలియాస్ పదం జోగి (21), సుందమ్ పాలే (20)- ఒక్కొక్కరు రూ.8 లక్షల రివార్డు ఉంది. 2020లో సుక్మాలో 17 మంది భద్రతా సిబ్బంది మరణించిన మిన్పా ఆకస్మిక దాడిలో లఖ్మా ప్రమేయం ఉందని ఆరోపించారు. లొంగిపోయిన మిగిలిన మావోయిస్టులలో, ముగ్గురిపై ఒక్కొక్కరిపై రూ. 5 లక్షలు, ఒకరిపై రూ. 3 లక్షలు, మరొకరిపై రూ. 2 లక్షలు, ముగ్గురిపై ఒక్కొక్కరిపై రూ. 1 లక్ష చొప్పున రివార్డులు ఉన్నాయని పోలీసులు తెలిపారు. పునరావాస విధానం కింద ఈ క్యాడర్లకు ఒక్కొక్కరికి రూ. 50,000 చొప్పున అందజేసినట్లు అధికారులు వెల్లడించారు.


### నదిజలాలపై

# రాజకీయం చేయొద్దు

### -పోలవరంలో పర్యటించిన సీఎం చంద్రబాబు

### -వ్యవస్థలను గాడిలో పెడుతున్నామని వెల్లడి





**టి మీడియా, జనవరి7,పోలవరం :** పోలవరం గ్యాప్-1లో పనులన్నీ ముమ్మరంగా జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు తెలిపారు. గ్యాప్-2లో అప్‌స్ట్రీమ్, డౌన్‌స్ట్రీమ్ పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. ఏలూరు జిల్లా పోలవరంలో సీఎం చంద్రబాబు బుధవారం పర్యటించారు. ఈ క్రమంలో పోలవరం నిర్మాణ పనుల పురోగతిని సీఎం పరిశీలించారు. ప్రాజెక్టు వ్యూ పాయింట్?తో పాటు కాఫర్ డ్యామ్, బట్రస్ డ్యామ్ పనులపై ఆరా తీశారు. పనులు జరుగుతున్న తీరును అధికారులు సీఎంకు వివరించారు.ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ పట్టిసీమ రాకుండా వైఎస్సార్సీపీ నేతలు విశ్వప్రయత్నాలు చేశారని అప్పుడు పట్టిసీమ నిర్మించకుంటే ఇవాళ రాయలసీమకు నీళ్లు వెళ్లేవి కాదు అన్నారు. రైట్ కనెక్టివిటీలో 19 మీటర్లు వెడల్పు, ఎత్తుతో 2 టన్నెళ్లు వస్తాయని వివరించారు. పోలవరం ప్రాజెక్టుకు అనేక విశిష్ట లక్షణాలు ఉన్నాయని తెలిపారు. విశాఖకు నీరు తీసుకెళ్లే కాలువను

మిగతా 3లో

## చట్టాలను ఉల్లంఘిస్తే సాగనంపుతాం

### -భారతీయ విద్యార్థులకు అమెరికా హెచ్చరిక

**టి మీడియా, జనవరి7,ఢిల్లీ బ్యూరో :** భారతీయ విద్యార్థులకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం బుధవారం కీలక హెచ్చరిక జారీ చేసింది. అమెరికాలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా, అరెస్టు అయినా వెంటనే భారత్‌కు తిరిగి పంపిస్తామని వార్నింగ్ ఇచ్చింది. అలాంటి విద్యార్థుల వీసాలను రద్దు చేస్తామని వెల్లడించింది. చట్ట వ్యతిరేక ప్రవర్తనా శైలిని కలిగిన స్టూడెంట్స్‌కు భవిష్యత్తులోనూ అమెరికా వీసాలు దొరకవని స్పష్టం చేసింది. అమెరికా వీసా అనేది ఒక ప్రయోజనమే తప్ప, హక్కు కాదని అమెరికా రాయబార కార్యాలయం తేల్చి చెప్పింది. అమెరికా చట్టాల ఉల్లంఘనకు పాల్పడితే విద్యార్థులు తీవ్ర పర్యవసానాలను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. ఈమేరకు సందేశంతో ఎక్స్ వేదికగా ఒక ట్వీట్ చేసింది.

**వారం క్రితమూ ఓ హెచ్చరిక**

హెచ్-1బీ, హెచ్-4 వర్క్ వీసాలపై గతవారం కూడా భారత్‌లోని అమెరికా ఎంబసీ కీలక హెచ్చరిక చేసింది. వీసా దరఖాస్తుదారుల సోషల్ మీడియా ప్రొఫైల్స్, ఆన్‌లైన్ కార్యకలాపాలను డిసెంబరు 15 నుంచి తాము ముమ్మరంగా తనిఖీ చేస్తున్నామని వెల్లడించింది. ఈనేపథ్యంలో అభ్యర్థులకు వీసా ఇంటర్వ్యూల నిర్వహణలో జాప్యం జరుగుతుందని తెలిపింది. అమెరికా వలస చట్టాలను ఉల్లంఘించే వారిపై తీవ్రమైన క్రిమినల్ కేసులు పెడతామని వార్నింగ్ ఇచ్చింది. అలాంటి వారికి అమెరికాలోకి అడుగుపెట్టే అవకాశం దొరకదని పేర్కొంది.




**భారతీయ విద్యార్థులపై ట్రంప్ నిర్ణయాల ఎఫెక్ట్**

ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలోని అమెరికా సర్కారు అక్రమ వలసలకు అడ్డుకట్ట వేయడంపై ప్రధాన ఫోకస్ పెట్టింది. ఈక్రమంలోనే ప్రభుత్వ వలస విధానాలను కఠినతరం చేస్తోంది. భారతీయ టెక్ నిపుణులు, సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు అమెరికా గడ్డపైకి అడుగు పెట్టేందుకు అత్యంత ముఖ్యమైన హెచ్-1బీ వీసా ఫీజును అమాంతం రూ.89 లక్షలకు ట్రంప్ పెంచారు. 2025 సెప్టెంబరు 21 తర్వాత హెచ్-1బీ వీసాకు దరఖాస్తు చేసిన వారంతా ఈ ఫీజును కట్టాల్సి ఉంటుంది. విదేశీ విద్యార్థులు అమెరికాలో ఉండాల్సిన వ్యవధిపై పరిమితిని విధించాలనే ప్రతిపాదన కూడా ట్రంప్ సర్కారు పరిశీలనలో ఉంది. ఈ అంశాలు ఉన్నత విద్య కోసం

మిగతా 3లో

## జీఎస్టీ ఎగవేతపై డీజీజీఐ ఉక్కుపాదం

### రూ.50 కోట్లకు పైగా పన్ను మోసాలు

**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో:** పన్ను ఎగవేత కేసులపై డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జీఎస్టీ ఇంటెలిజెన్స్ హైదరాబాద్ జోనల్ యూనిట్ దాడులను మరింత ముమ్మరం చేసింది. డేటా అనలిటిక్స్, అంతర-ఏజెన్సీ సమన్వయంతో సేకరించిన ప్రత్యేక సమాచారంతో, భారీ స్థాయిలో జరుగుతున్న అంతర్రాష్ట్ర పన్ను మోసాల వెనుక ఉన్న కీలక వ్యక్తులపై చర్యలు చేపట్టింది. ఈ క్రమంలో జీఎస్టీ చట్ట ఉల్లంఘనలకు పాల్పడ్డ ఇద్దరు ప్రముఖ కంపెనీల మేనేజింగ్ డైరెక్టర్లను డీజీజీఐ అధికారులు అరెస్టు చేశారు. 2025 జనవరి 6న జరిగిన ఈ అరెస్టులు పన్ను మోసాల తీవ్రతను మరింత స్పష్టంగా చూపిస్తున్నాయి.ఆలయం లో రూ.50 లక్షలు

**-వెండి ఆభరణాలు చోరీ**

టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో: కేపిహెచ్ బి పోలీస్ స్టేషన్ పరిధిలో సర్దార్ పటేల్ నగర్ లోని ఆలయం లో భారీ చోరీ చోటుచేసుకుంది. శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం లోని మూలవిరాట్ కు సంబంధించిన ఆభరణాలను దొంగలు చోరీ చేశారు. సుమారు రూ.50 లక్షలకు పైగా విలువ చేసే 15 తులాల వెండి ఆభరణాలతో పాటు 3 తులాల బంగారు ఆభరణాలు దొంగలు ఎత్తుళ్లారు. అర్ధరాత్రి 12 గంటల సమయంలో గుడిలోకి ప్రవేశించిన గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు




గుర్తించారు. తెల్లవారుజామున రోజు వారిలానే ఆలయాన్ని తెరిచి పూజ చేసే క్రమంలో గుర్తించిన పూజారులు. వెంటనే కేపి.హెచ్.బి పోలీసులకు సమాచారం అందించారు ఆలయ నిర్వాహకులు. ఘటన స్థలానికి చేరుకొని సీసీటీవీ ఫుటేజ్ పరిశీలించారు పోలీసులు. ఘటన పైన కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.

## మున్సిపాలిటికి ఎమ్మెల్యే నిధులు



**టీ మీడియా ,జనవరి7, పెబ్బేరు :**పెబ్బేరు మున్సిపాలిటి అభివృద్ధికి రూ 1 కోటి 22 లక్షల 50 వేల రూపాయల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి నీ కలిసి సన్మానం చేసి ధన్యవాదాలు తెలిపిన పెబ్బేరు కాంగ్రెస్ నాయకులు మున్సిపాలిటీకి వీధి దీపాలు పలు కమ్యూనిటీ హాళ్లు పలు కుల సంఘాల భవనాలు దేవాలయ కామన్ హల్స్ నిర్మాణాలకు తదితర అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే గారిని కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాసులు గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ మోతే రాములు భాను ప్రకాష్ రెడ్డి బుర్రమోని రాములయాదవ్ రణధీర్ రెడ్డి వినయ్ కుమార్ ఐదవ వాడు ఇంచార్జి కృష్ణ లోజహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రై సైకిల్‌లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**టీ మీడియా ,జనవరి 7 ,పెబ్బేరు** :బుధవారంపెబ్బేరు మున్సిపాలిటీలోని 10వ వార్డుకు చెందిన గోనెల నరసింహా గోనెల లక్ష్మి వారికి ఇద్దరు కుమారులు గోనెల మహేష్ గోనెల పరమేష్ వికలాంగులు నడవడానికి కూడా రాదుట్రై సైకిల్‌ల కోసం వనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ ను అడిగిన వెంటనే ఎమ్మెల్యే గారి దృష్టికి తీసుకుపోగా బుధవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో దివ్యాంగుల ట్రై–సైకిళ్లను అందజేశారు ఈ కార్యక్రమంలో అక్కి శ్రీనివాస్ గౌడ్ విజయవర్ధన్ రెడ్డి సురేందర్ గౌడ్ భానుప్రకాష్ రెడ్డి రణధీర్ రెడ్డి తాటికొండ కృష్ణ కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## శబరిమల యాత్రికుల వాహనానికి ప్రమాదం

### -హైదరాబాద్ వాసి మృతి



**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో :** శబరిమల యాత్ర ముగించుకుని తిరిగి వస్తున్న భక్తుల వాహనం కేరళలో రోడ్డు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో హైదరాబాద్‌కు చెందిన ఉద్యోగి అశోక్ మృతి చెందారు, మరో ముగ్గురు కుటుంబ సభ్యులు గాయపడ్డారు. ప్రమాదం జనవరి 7 ఉదయం 5:30 గంటలకు మువత్తుపుళ్ ఉ పెరుంబవూర్ రోడ్డులోని త్రిక్కలత్తూర్, కవుంపాడు వద్ద జరిగింది. భక్తులు ప్రయాణిస్తున్న ఇన్నోవా కారు, ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీని ఢీకొట్టింది. ప్రమాదంలో గాయపడ్డవారిలో కొడుకు, అల్లుడు తీవ్రంగా గాయపడ్డారు. అల్లుడు ఆరోగ్యం అత్యంత విషమంగా ఉంది. గాయపడినవారిని స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. మృతదేహాన్ని ప్రభుత్వం ఆసుపత్రికి తరలించింది. సమాచారం అందుకున్న వెంటనే మువత్తుపుళ్ పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. అదే ప్రాంతంలో నెల క్రితం అయ్యప్ప భక్తుల బస్సు మరియు లారీ ఢీకొన్న ఘటన జరిగింది. ఆ సమయంలో ఎవరికి గాయాలు కాలేదు. ప్రభుత్వం మరియు పోలీసులు ఈ ప్రమాదంపై తగిన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## కత్తితో వివాహిత హల్చల్



**టి మీడియా, జనవరి7, వరంగల్** :చౌరస్తాలో వివాహిత కత్తి పట్టుకుని హల్చల్ చేసింది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని కత్తితో దాడికి యత్నించింది. భార్య నుండి తప్పించుకునేందుకు జ్యూవలరీ షాపులోభర్త దాక్కున్నాడు. వెంటనే డయల్100 కి ఫోన్ చేశాడు భర్త. అక్కడికి చేరుకున్న పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి మహిళ చేతిలోని కత్తిని పోలీసులు లాక్కున్నారు. తనకు న్యాయం చేయాలంటూ రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగింది వివాహిత జ్యోత్స్నతన భర్త శ్రీకాంత్ అక్రమ సంబంధం పెట్టుకొని తనకు విడాకులు ఇస్తున్నాడని ఆరోపించింది. తనకు ఉండడానికి చోటు లేకుండా వేధింపులకు గురిచేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేసింది. ఆస్తిని, పిల్లలను తనకు కాకుండా చేస్తున్నాడని మండిపడింది. కాగా విడాకుల కోసం భర్త శ్రీకాంత్ కోర్టు మెట్లు ఎక్కినట్లు తెలిపింది. పోలీసులు వివాహితకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## వైభవంగా సంక్రాంతి పండుగ

### పతంగుల తయారీ వల్ల ఉపాధి కల్పన

### -మంత్రి జూపల్లి కృష్ణరావు




**టి మీడియా, జనవరి7, హైదరాబాద్:** సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించనున్న ఇంటర్నేషనల్ కైట్ అండ్ స్వీట్ ఫెస్టివల్, హాట్ ఎయిర్ బెలూన్ షో, డ్రోన్ షోల గురించి మంత్రి జూపల్లి కృష్ణరావు సచివాలయంలో బుధవారం వివరించారు. రాష్ట్రంలో కనీస అవసరాలు లేని ప్రాంతాలు చాలా ఉన్నాయని మంత్రి తెలిపారు. పర్యాటక, మెడికల్, ఎకో, టెంపుల్, టూరిజంలో పెట్టుబడులు ఆకర్షిస్తున్నాయని చెప్పారు. మిస్ వరల్డ్ పోటీల సమయంలో రకరకాల విమర్శలు చేశారని గుర్తుచేశారు. తెలంగాణ గొప్పదనం ప్రపంచానికి చాటిచెప్పేందుకు పోటీలు నిర్వహించినట్లు వివరించారు.

తెలంగాణ గొప్పదనాన్ని విజయవంతంగా విదేశాలకు చాటిచెప్పామన్నారు. మిస్ వరల్డ్ పోటీల్లోపాల్గొన్నవారు పర్యాటక ప్రాంతాలు సందర్శించారని తెలిపారు. పెద్దఎత్తున బతుకమ్మ నిర్వహించి గిన్నిస్ రికార్డు నెలకొల్పామని సూచించారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో పెద్దఎత్తున కైట్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కైట్ ఫెస్టివల్లో విదేశాల నుంచి చాలా మంది పాల్గొంటున్నారని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంతో చేసే పతంగులు మన వద్దే రూపొందించాలని ఆదేశించారు. మన వద్దే కొత్త పరిజ్ఞానంతో పతంగుల తయారీ వల్ల ఉపాధి కల్పించాలని సూచించారు. వచ్చే ఏడాది విదేశాలకు మించిన రీతిలో పతంగుల తయారీ జరగాలన్నారు. కైట్ ఫెస్టివల్ లో 19 దేశాల నుంచి 40 మంది కైట్ ఫ్లయర్స్, భారత్ నుంచి 15 రాష్ట్రాల కైట్ ఫ్లయర్స్ పాల్గొంటున్నారని తెలిపారు. రాత్రి వేళల్లోనూ వెలుగులు విరజిమ్మేలా కైట్ ఫ్లై ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి జూపల్లి కృష్ణరావు సూచించారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఎస్ఐ అరవింద్ కుమార్



**టీ మీడియా ,జనవరి 7, టేక్మాల్ ప్రతినిధి:**సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ అన్నారు. టేక్మాల్ మండల పరిధిలోని ధనురా గ్రామంలో సైబర్ మోసాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్నెట్ వాడకం పెరిగిందని, అదే తరహాలో మోసాలు సైతం ఇంటర్ ద్వారా జరుగుతున్నాయని ఈ విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రివార్డ్ పాయింట్లు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వంటి వాటి పట్ల ఆకర్షితులై మోసపోవద్దని సూచించారు. ఎక్కడైనా సైబర్ మోసం జరిగినట్టు తెలిస్తే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్ నేరాల ను చేదించేందుకు పోలీస్ స్టేషన్కు ఒక సిబ్బందిని ప్రత్యేకంగా కేటాయించడం జరిగిందని, ఏ సమస్య ఉన్న,, మోసాలు జరిగిన వెంటనే పోలీస్ స్టేషన్ల సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి దేవిదాస్, సైబర్ వారియర్ చిరంజీవి సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధన పాటించాలి

### ఎస్సై అరవింద్ కుమార్



**టీ మీడియా, జనవరి7, టేక్మాల్ ప్రతినిధి:** దన్నురా గ్రామంలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ పిలుపునిచ్చారు. రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా టేక్మాల్ మండల ధనురా–జోగిపేట రహదారిపై టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు, అతివేగం ప్రమాదకరం, శిరస్రానం, లైసెన్సు, ఇన్సూరెన్స్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ సి.దేవదాస్, సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు

# వడ్లు తక్షణమే కొనుగోలు చేయాలి

### బిఆర్ఎస్ , బిజెపి , బీఎస్పీ నాయకులు



**టీ మీడియా ,జనవరి 7,, చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో వడ్ల కొనుగోలు మార్కెట్లలో చాలా వరకు వడ్లు కొనుగోలు చేయకుండా అలాగే అగిపోయాయని వివిధ పార్టీలకు సంబంధించిన నాయకులు, రైతులు, ఆవేదన వ్యక్తం చేశారు. బిజెపి పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బీఎస్పీ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఇది ప్రజా ప్రభుత్వమా రైతు పాలిట శాపనార్థ ప్రభుత్వమా నెల రోజులు దాటుతున్న రైతు పండించిన వడ్లను ఎందుకు కొనుగోలు చేయట్లేదు కాంట ఎందుకు వెయ్యట్లేదు అని ఈ సందర్భంగా అన్నారు. రైతు వ్యతిరేక ప్రభుత్వం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, రైతులను నట్టేట ముంచుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పండించిన పంటను కొనుగోలు చేయలేక చేతులెత్తేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని సందర్భంగా అన్నారు. 40 రోజులు అయినా కూడా వడ్లను, మొక్కలను, కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న కాంగ్రెస్ అసమర్థ ప్రభుత్వం అని ఈ సందర్భంగా అన్నారు. ఆరు గాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని రైతు 40 రోజులుగా ఆరబెట్టుకున్న కూడా మ్యాచరు వచ్చి నెల రోజులు కావస్తున్న కూడా వడ్లను కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్న అధికారులు, ఎందుకు ఈ నిర్లక్ష్యము అని రైతు అడుగుతే సంచులు లేవు అని నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెబుతున్న ప్రభుత్వ యంత్రాంగం. 40 రోజులుగా రైతు వడ్ల దగ్గర తీవ్రమైన చలిలో కావలి కాస్తు ఇబ్బందులకు గురవుతున్న కూడా ఈ ప్రభుత్వానికి, అధికారులకు చీమ కుట్టినట్టుగా లేదు అని అన్నారు. రెండు రోజుల లోపు చిన్నంబావి మండలంలో రైతు పండించిన వడ్లను కాంటాలు వేయకుండా కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తే రైతులందరితో కలిసి రాజకీయ అఖిల పక్ష పార్టీలతో కలుపుకొని చిన్నంబావి సెంటర్లో ధర్నా నిర్వహించి ప్రభుత్వ మెడలు వంచి ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా అఖిలపక్ష పార్టీల తరపున ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాం అని అన్నారు. రైతుల పక్షన నిలబడిన చిన్నంబావి మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల నాయకులు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు కురువ చిన్న మల్లయ్య, నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జగ్గారి శ్రీధర్ రెడ్డి, నంది సత్యారెడ్డి, ఉగ్ర నరసింహ, బహుజన సమాజ్ పార్టీ నాయకులు బూరుగుల మునిస్వామి, భారత రాష్ట్ర సమితి నాయకులు తగరం ఆటో కురుమయ్య, శివారెడ్డి, గుండ వెంకటస్వామి మరియు రైతులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఎయిర్ ఫోర్స్ అధికారికి ఆహ్వానం

**టీ మీడియా, జనవరి7,మేడ్చల్:**సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జనవరి 10 11 12 తేదీలలో నిర్వహించనున్న క్రీడా పోటీలకు దుండిగల్ ఎయిర్ ఫోర్స్ ఎండబ్ల్యూఓ రిషిపాల్ కి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఏ. కృష్ణ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ ట్రస్ట్ సభ్యులు సూర్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.



## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

### -కాపాడిన పోలీసులు

**టీ మీడియా, జనవరి7 ,పెబ్బేరు** :కుటుంబ కలహాలతో భార్యాభర్తల గొడవతో మనస్థాపం చెంది ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నం చేయగా పోలీసులు కాపాడిన ఘటన బుధవారం పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో చోటుచేసుకుంది మండలంలోని రంగాపురం గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన ఆంజనేయులు తన భార్యతో గొడవ పడగా ఆమె రెండు రోజుల క్రితం తల్లి గారి ఇంటికి వెళ్లిపోయింది భార్య తనను విడిచి వెళ్ళిపోయిందన్న మనస్తాపంతో ఆత్మహత్య చేసుకుంటున్నానని ఆంజనేయులు భార్యకు వీడియో కాల్ చేసి నేను చనిపోతున్నానని చెప్పాడు వెంటనే ఆమె డయల్–100కు సమాచారం ఇచ్చింది. దీంతో డయల్–100 సిబ్బంది వెంటనే ఈ విషయాన్ని పెబ్బేరు పోలీసులకు చేరవేశారు వెంటనే 100 సిబ్బంది కానిస్టేబుల్ రవీందర్ నాయక్ భాస్కర్ గ్రామంలోని తన ఇంటికి వెళ్లగా తాడు బిగించి ఉరి వేసుకునేందుకు సిద్ధంగా ఉన్నాడు పోలీసులు అతడిని అదుపులోకి తీసుకుని కౌన్సిలింగ్ ఇచ్చి అతని భార్యతో ఫోన్ లో మాట్లాడారు ఏదైనా సమస్య పోలీస్ స్టేషన్ కు వచ్చి సమస్య తీర్చుకోవాలని చెప్పారు ఈ సందర్భంగా పోలీసులను స్థానికులు ఉప సర్పంచ్ పెద్దింటి నందీశ్వర్ పిట్ట నాగేంద్రం అభినందించారు.



## ఇందిరమ్మ చీరల పంపిణి

**టీ మీడియా, జనవరి 7 ,పెబ్బేరు** : పెబ్బేరు మండల పరిధిలోని ఈర్లదిన్నె గ్రామంలోతెలంగాణ ప్రజా ప్రభుత్వం మహిళలకు ఆడపడుచు కానుకగా పంపిణి చేస్తున్న ఇందిరమ్మ చీరలపంపిణి కార్యక్రమం నేడు గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ కాటేపాగా బాలరాజుగారి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించి మహిళ సంఘాల లబ్ధిదారులకు చీరలు అందచేశారు ఇట్టి కార్యక్రమం లో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి ఎంపీడీవోవెంకటేశ్ ఎం పి ఓ రోజా గ్రామ సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి సుధాకర్ రెడ్డి బుచ్చా రెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు రంజిత్ కుమార్ టౌన్ అధ్యక్షులు వెంకట్ రాములు యాదవ్ మండల సీనియర్ నాయకులు వెంకట రమణ దయాకర్ రెడ్డి యుగేందర్ రెడ్డి సత్యనారాయణ షబ్బీర్ ఉపసర్పంచ్ రాముడు మాజీ సర్పంచ్ రాజు యాదవ్ రాజశేఖర్ రెడ్డి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## రోడ్డు భద్రతపై అవగాహన కల్పించిన అధికారులు

**టీ మీడియా, జనవరి7 , నారాయణపేట** :జిల్లా నర్వ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా మరికల్ సర్కిల్ ఇన్స్పెక్టర్_. రాజేందర్ రెడ్డి, నర్వ ఎస్సై పబ్బతి రమేష్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి పాల్గొన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ను ధరించాలని, అతివేగం ప్రమాదాలకు దారితీస్తుందని మరియు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని అవగాహన కల్పించారు. విద్యార్థులకు రోడ్డు భద్రత సంబంధిత అంశాలపై క్విజ్ నిర్వహించి బహుమతులు ఇవ్వడం జరిగింది.



## వివేకానంద జయంతి వ్యాసరచన పోటీలు

**టీ మీడియా ,జనవరి 7, ఆత్మకూర్:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా ఎస్సే రైటింగ్ డ్రాయింగ్, పోటీల్లో పాల్గొన్న ఇంటర్మీడియట్ ప్రభుత్వ జూనియర్ కళాశాల . వికాస్ జూనియర్ కళాశాల. విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం స్వామి వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో జరిగింది



## గోదాంలో మొక్కజొన్న నిల్వ

**టీ మీడియా, జనవరి 7 ,ఆత్మకూరు:**వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి ఆత్మకూరు మార్కెట్ యార్డ్ నందు ఉన్న 2000 మెట్రిక్ టన్_పాసిటీ గల గోదామును మొక్కజొన్నలు నిల్వ చేయుటకు తెలంగాణ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వనపర్తి కు కేటాయించి ఎండి. రహమతుల్లా చైర్మన్ వ్యవసాయ మార్కెట్ కమిటి ఆత్మకూరు చే పూజా కార్యక్రమాలు చేశారు. అనంతరం హమాలీలు పనులు ప్రారంభించారు హమాలీలు మాట్లాడుతూ మొక్కజొన్నలు దించడానికి మాకు సరియైన హమాలి రేటు వచ్చే విధంగా మాకోసం కృషి చైర్మన్ కి పాలకవర్గ సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కే.కృష్ణారెడ్డి, ఆత్మకూరు మండల ప్రముఖులు ఆత్మకూరు మండల పార్టీ అధ్యక్షులు పరమేష్ తులసి రాజ్ ఆత్మకూరు మున్సిపాలిటీ పట్టణ అధ్యక్షులు నల్గొండ శీను కార్యాలయపు సిబ్బంది, హమాలీలు పాల్గొన్నారు



## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

**టీ మీడియా, జనవరి 7, చిన్నచింతకుంట:** దేవరకద్ర నియోజకవర్గం చిన్నచింతకుంట మండలం పర్దిపూర్ గ్రామానికి చెందిన పదిమంది యువకులు తీర్థయాత్రలకు వెళ్లి మధ్యప్రదేశ్ ఉజ్జయిని వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి. ఫర్దిపూర్ గ్రామానికి చెందిన యువకులు కావలి నరసింహ, కుర్వ శివ కుమార్ భౌతిక దేహాలకు నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి.



## క్రికెట్ కిట్ ను అందించిన సర్పంచ్

**టీ మీడియా, జనవరి 7, ఆత్మకూరు:**మహబూబ్నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం చిన్న చింత కుంట సర్పంచ్ మానస దశరథ్ యువత అడిగిన వెంటనే 20,000 విలువైన క్రికెట్ కిట్‌ను అందజేశారు .గ్రామ యువతను క్రీడాకారులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గ్రామస్తులు జిల్లా స్థాయి రాష్ట్రస్థాయి క్రీడలలో తమ సత్తా చాటాలని చిన్నచింతకుంట గ్రామానికి పేరు తేవాలని ఆయన కోరారు. గ్రామంలో క్రీడలకు మరింత బలోపేతం చేయడానికి సహకరిస్తానని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన కోరారు. యువత ప్రతిభను ప్రోత్సహిస్తున్న సర్పంచ్ సేవలు అభినందనీయం అని సర్పంచ్ కు గ్రామ యువత తరపున హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు బిజెపి నాయకులు రమేష్



## క్యాటిల్ షెడ్డుకు శంకుస్థాపన

**టీ మీడియా జనవరి 7, ముదిగొండ**

మండలపరిధిలో వెంకటాపురం గ్రామానికి ఇందిరా డెయిరీ నుండి 25 క్యాటిల్ షెడ్లు మంజూరు కాగా బుధవారం 5 షెడ్లకు,గ్రామ సర్పంచ్ కందుల బాలచందర్ లాంచనీయంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేదెలు, పశువులు నివసించడానికి ఈషెడ్లు ఉపయోగమన్నారు. పశువు పెంపకందారులు పశువులను సంరక్షంచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా డెయిరీ పథకాన్ని సద్వినియోగం చేసుకొని,పశువు పెంపకందారులు త్వరతిగతిన షెడ్లను నిర్మాణం చేసుకోవాలని సర్పంచ్ కందుల బాలచందర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ ఎపిఓ అడపాల రంగనాయకమ్మ, పంచాయతీ సెక్రటరీ స్రవంతి, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, వివోఎస్ లు తోటమల్ల పద్మారాణి,పద్మ, పంచాయతీ వార్డు సభ్యులు బంక విజయ్, షేక్ ఖాసింసాహెబ్, బాస వెంకటేశ్వర్లు, గంట మయూరి, బంక భవాని,కటారి రేణుక, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు గంట వెంకట్రావు, మండల యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ తోటమల్ల ఉదయ్ రాజు, చిర్ర శ్రీను,పల్లె సురేష్, బంక వినోద్, బంక సతీష్, బంక వెంకన్న, పంచాయతీ గుమస్తా బంక నాగరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.




## అయ్యప్ప స్వామికి అభిషేక పానవట్టం అందించిన గౌని బ్రదర్స్

**టీ మీడియా, జనవరి 7 ,పెబ్బేరు:** బుధవారంపెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప స్వామికి వివిధ రకాల ప్రత్యేక అభిషేకపూజలకు పడిపూజ మహోత్సవంలో జరుగు అయ్యప్ప స్వామి అభిషేకం చేయుటకు పావనవట్టంను గౌని బుచ్చారెడ్డి మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ గౌని కోదండరామిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గౌని బ్రదర్స్ ను వేదమంత్రాలతో ఆశీర్వదించి ఆలయ కమిటీ సభ్యులు గౌని బ్రదర్స్ ను సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే ఈశ్వర్ఆలయ అన్నదాన కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ ఆలయ కమిటీ సభ్యులు పున్న శ్రీనివాసులు వీరబోజాచారి శ్రీనివాసులు జానంపేట హనుమంత్ రెడ్డి టి ఎన్ ఎల్లారెడ్డి తేజేశ్వర్ రెడ్డి గొడుగు శాంతన్న వెంకటస్వామి డాక్టర్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## ఇద్గాహ్ మంజూరు చేయలి

**టీ మీడియా, జనవరి 7 ,పెబ్బేరు:** మండలం అయ్యావారిపల్లి గ్రామంలో ముస్లిం మైనారిటీలకు ఇద్గాహ్ లేదు గత కొన్నేళ్లు5 గా మసీదు లోనే ప్రార్ధనలు చేసుకోవడం జరుగుతూంది కావున అందుకు గానీ మన వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి అని కి ఇద్గా మరియు ఐమాక్స్ లైట్లు మంజూరు చేయాలనీ కోరుతూ వినతి పత్రం అందించడం జరిగింది ఎమ్మెల్యే గారు స్పందిస్తు తక్షణమే స్పందించాలని మంజూరు చేయిస్తానని మాట ఇవ్వడం జరిగింది మైనారిటీ పెద్దలు మరియు గ్రామప్రజలు ఎమ్మెల్యే మేఘా రెడ్డి గారికి దన్యవాదాలు తెలియజేసారు ఈ కార్యక్రములో అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ అస్కాని కురుమూర్తి గారు మరియు ముస్లిం మైనార్టీ సోదరులు గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుయూత్ కాంగ్రెస్ నాయకులు తధితురులు పాల్గొన్నారు

## ఫోన్ ట్యాపింగ్ మలుపు

ప్రచారం జరుగుతున్నట్లు తానే ట్యాపింగ్ పరికరాలను సమకూర్చాననే విషయంలో ఎలాంటి ప్రశ్నలు అడగలేదని, అలాంటి ప్రస్తావనే రాలేదని స్పష్టం చేశారు.

**సిట్ కాస్తా కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లాగా**

ఫోన్ ట్యాపింగ్ కేసును ఇంకా ఎన్నాళ్లు సాగదీస్తారని ఎంపీ రఘునందన్‌రావు ప్రశ్నించారు. ఎంతమందిని పిలిచి విచారణ చేసినా వేళ్లన్ని ఒకవైపే చూపిస్తున్నాయని, వేళ్లన్ని ఒకరివైపే చూపినా ఆయన జోలికి వెళ్లటం లేదని అన్నారు. ఇంటి అల్లుడి ఫోన్ ట్యాప్ చేస్తారా అని స్వయంగా కుమార్తె ప్రశ్నించిందని తెలిపారు. సిట్ కాస్తా కాంగ్రెస్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లాగా అయిపోయిందని విమర్శించారు. 650 మంది ఫోన్లు ట్యాప్ అయ్యాయని సర్వీస్ ప్రొవైడర్లే చెప్పారని అన్నారు.కుటుంబంలో ఏమైనా సమస్యలుంటే పరిష్కరించుకుంటామని, బీఆర్?ఎస్? పార్టీ ప్రజలకు భారమైందిఆ పార్టీతో ఉపయోగం లేదని రఘునందన్‌రావు ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యులకే నచ్చటం లేదని, కాంగ్రెస్ పార్టీపై ప్రజలు నమ్మకం కోల్పోయారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీయే అని ధీమా వ్యక్తం చేశారు.

# పాన్ మసాలా మాటున డ్రగ్స్ దందా




## -అంతర్రాష్ట్ర పెడ్లర్ అరెస్ట్

**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో:** ?హైదరాబాద్ (పేట్‌బషీరాబాద్) నగరంలో నిర్మాణ రంగం, ఇంటీరియర్ డిజైనింగ్ పనుల కోసం రాజస్థాన్ నుండి వలస వచ్చిన కళాకారులే లక్ష్యంగా సాగుతున్న భారీ మాదకద్రవ్యాల దందాను సైబరాబాద్ పోలీసులు గుట్టురట్టు చేశారు. పాన్ మసాలాల్లో మత్తు మందులు కలుపుకుని సేవించడమే కాకుండా, వాటిని అక్రమంగా విక్రయిస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టును పేట్‌బషీరాబాద్ పోలీసులు మరియు ఈగల్ ఫోర్స్ ఛేదించింది.?పాన్ మసాలాలో కలుపుకుని..పోలీసుల కథనం ప్రకారం.. రాజస్థాన్ మరియు ఇతర ఉత్తరాది రాష్ట్రాల నుండి జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వలస వచ్చిన చాలా మంది కళాకారులు మాదకద్రవ్యాలకు అలవాటు పడ్డారు. వీరు ఎండీఎంఏ నల్లమందు వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను పాన్ మసాలాలలో కలుపుకుని సేవించడం పరిపాటిగా మారింది. సొంత ఊర్లకు వెళ్లి తిరిగి వచ్చేటప్పుడు తమతో పాటు భారీ మొత్తంలో ఈ డ్రగ్స్‌ను తీసుకువచ్చి, తోటి రాజస్థానీ కార్మికులకు విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. గచ్చిబౌలిలో భారీగా డ్రగ్స్ పట్టివేత.. 12 మంది అరెస్ట్..!? నెల రోజులుగా నిఘా..పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ వ్యవహారం జరుగుతున్నట్లు పక్కా సమాచారం అందుకున్న ఈగల్ ఫోర్స్, స్థానిక పోలీసులను అప్రమత్తం చేసింది. గత ఒక నెల రోజులుగా నిఘా బృందాలు క్షేత్రస్థాయిలో పకడ్బందీగా పర్యవేక్షించాయి. ఈ సంయుక్త ఆపరేషన్‌లో కీలక నిందితుడు పట్టుబడ్డాడు.?రూ. 15 లక్షల విలువైన డ్రగ్స్ సీజ్:రాజస్థాన్ నుండి డ్రగ్స్ తెచ్చి విక్రయిస్తున్న రాజేందర్ ఏ రాజు భాకర్ (31) అనే ఇంటీరియర్ డిజైనర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి వద్ద నుండి వాణిజ్య పరిమాణాని 20 రెట్లు ఎక్కువగా ఉన్న 200 గ్రాముల ఎం డీ ఎం ఎ 60 గ్రాముల నల్లమందును స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ మార్కెట్లో సుమారు రూ. 15 లక్షలు ఉంటుందని అంచనా?నిందితుడు రాజేందర్ 8వ తరగతి మధ్యలోనే మానేసి హైదరాబాద్ వచ్చి కార్పెంటర్, ఇంటీరియర్ డిజైనర్‌గా స్థిరపడ్డాడు. మత్తుకు బానిసైన ఇతను, ఇక్కడ డిమాండ్ పెరగడాన్ని గమనించి.. రాజస్థాన్‌లోని నాగౌర్ జిల్లాకు చెందిన సప్లయర్లు ధన్‌రాజ్, అనిల్, ముఖేష్‌ల నుంచి డ్రగ్స్ సేకరించి నగరానికి తెచ్చేవాడు. ఇక్కడ గ్రాముకు రూ. 5000 చొప్పున విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నాడు. ?ప్రస్తుతం ప్రధాన సప్లయర్లు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. అలాగే ఈ డ్రగ్స్ కొనుగోలు చేస్తున్న పలువురు వినియోగదారులను కూడా పోలీసులు గుర్తించారు

# అడ్డగా బుక్కైన రెవెన్యూ ఇన్‌స్పెక్టర్



**టి మీడియా, జనవరి7, జిన్నారం:**అవినీతి అధికారులపై ఓ వైపు ఏసీబీ వరుస దాడులు చేస్తున్నా.. కొందరు అధికారుల్లో మార్పు రావడం లేదు. సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలం రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ జయప్రకాష్ లంచం తీసుకుంటున్న వీడియోలు సోషల్ మీడియోలో వైరల్‌గా మారాయి. ఈ విషయం కాస్తా, ఉన్నతాధికారులకు చేరింది. సదరు అధికారిపై శాఖాపరమైన చర్యలకు సిద్ధమయ్యారు..జిన్నారం మండలం గడ్డపోతారం మునిసిపల్ పరిధిలోని అల్లీపూర్ గ్రామంలోని సర్వే నెంబర్ 27 లోని ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయంలో ఓ వ్యక్తి దగ్గర నుంచి లంచం తీసుకుంటూన్న వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. అయితే సదరు సర్వే నెంబర్ లో చేపట్టిన నిర్మాణాన్ని రెవెన్యూ అధికారులు మంగళవారం (జనవరి 06) కూల్చివేశారు. దాంతో తన వద్ద అధికారులు లంచం తీసుకుని నిర్మాణాన్ని తొలగించడంపై సదరు వ్యక్తి ఆర్ఐకి లంచం ఇచ్చిన వీడియో ను బయటపెట్టినట్లు తెలుస్తోంది.ఈ విషయంపై జిన్నారం తహశీల్దార్ దేవదాసు స్పందించారు.. సోషల్ మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా ఆర్ఐపై విచారణకు ఆదేశించినట్లు తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ ఆధ్వర్యంలో ఎంక్వయిరీ జరుగుతోందని, వచ్చిన నివేదికను జిల్లా కలెక్టర్, ఉన్నత స్థాయి అధికారులకు పంపించి శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ తెలిపారు.

# మున్సిపల్ ఎన్నికల కోసం సిద్ధమైన ఈసీ..

## -కలెక్టర్లకు కీలక ఆదేశాలు



**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో** :తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఈసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమవుతోంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, మున్సిపల్, కార్పొరేషన్ కమిషనర్లతో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలు, టైమ్‌లైన్స్‌పై కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. సమావేశంలో భాగంగా కలెక్టర్లకు ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలింగ్ స్టేషన్ల వివరాల ప్రచురణపై డెడ్‌లైన్లు నిర్దేశించారు. జనవరి 12వ తేదీ నాటికి తుది ఓటర్ల జాబితాను తప్పనిసరిగా ప్రచురించాలని ఈసీ ఆదేశించింది. 13వ తేదీ నాటికి పోలింగ్ స్టేషన్ల వివరాలతో కూడిన ముసాయిదా జాబితాను విడుదల చేసి, వెంటనే టీ పోల్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని సూచించారు.ఇక, జనవరి 16వ తేదీ లోపు పోలింగ్ స్టేషన్ల పూర్తి వివరాలతో పాటు ఫోటోలతో కూడిన తుది జాబితా, తుది ఓటర్ల జాబితాను వార్డు పరిధిలోని అన్ని పోలింగ్ స్టేషన్లలో ప్రదర్శించాలని ఆదేశించారు. ఈ చర్య ద్వారా ఓటర్లకు తమ పోలింగ్ కేంద్రం, వివరాలు సులభంగా అందుబాటులోకి వస్తాయని ఈసీ పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైన మౌలిక వసతులపై కూడా ఈసీ కలెక్టర్లకు దిశానిర్దేశం చేసింది. పోలింగ్‌కు అవసరమైన బ్యాలెట్ బాక్స్‌లు, ఎన్నికల సిబ్బంది నియామకం, రిటర్నింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్లు , ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్/సర్వైలెన్స్ స్క్వాడ్స్‌ను నియమించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించాలని కమిషన్ సూచించింది. మరోవైపు, ఎన్నికల ఏర్పాట్లు పారదర్శకంగా, సమయపాలనతో జరిగితేనే ప్రజాస్వామ్య ప్రక్రియ బలోపేతమవుతుందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ స్పష్టం చేశారు. కలెక్టర్లు ఈ డెడ్‌లైన్లను కచ్చితంగా పాటిస్తూ, అన్ని విభాగాలను సమన్వయం చేసుకుని ఎన్నికలకు సిద్ధం కావాలని ఆదేశించారు. అయితే, మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ఈసీ తీసుకున్న ఈ నిర్ణయాలు ఎన్నికల వేళ కీలకంగా మారనున్నాయి. ఓటర్లకు ఇబ్బందులు లేకుండా ఎన్నికలు జరగాలనే లక్ష్యంతోనే ఈ ఆదేశాలు జారీ చేసినట్లు కమిషన్ వర్గాలు వెల్లడించాయి.

# మహారాష్ట్రలో వింత రాజకీయం

## - బీజేపీ, కాంగ్రెస్ పొత్తు



**టి మీడియా, జనవరి7, ముంబై :** మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల్లో అరుదైన సన్నివేశం చోటుచేసుకుంది. ఉప్పు నిప్పులా ఉండే బీజేపీ- కాంగ్రెస్? కలిసిపోయాయి. అంబర్‌నాథ్ ప్రాంతానికి మేయర్ స్థానాన్ని దక్కించుకునేందుకు ఈ రెండు పార్టీలు జట్టుకట్టాయి. ఉపముఖ్యమంత్రి ఏక్?నాథ్ శిందే నేతృత్వంలోని శివ?సేనకు అధికారం దక్కకుండా ఉండేందుకు ఈ అరుదైన కూటమి ఏర్పాటయ్యింది. దీంతో పాటు అకోట్? మున్సిపల్ స్థానం కోసం మజ్లిస్?తోనూ పొత్తు పెట్టుకుంది బీజేపీ. అయితే, బీజేపీ- కాంగ్రెస్? పొత్తుపై మహారష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్? తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనికి కారణమైన నేతలపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బీజేపీ- కాంగ్రెస్? కూటమిలోని 32 మంది కౌన్సిలర్ల మద్దతుతో బీజేపీకి చెందిన తేజశ్రీ కరంజులే ఇక్కడ మేయర్ పదవిని చేజిక్కించుకున్నారు. వీరిలో 16 మంది బీజేపీ, 12 మంది కాంగ్రెస్, నలుగురు ఎన్సీపీ (అజిత్ పవార్ వర్గం)కి చెందిన వారు ఉన్నారు. అయితే, మేయర్ పదవి కోసం కాంగ్రెస్‌తో బీజేపీ చేతులు కలపడంపై శిందే వర్గానికి చెందిన శివసేన పార్టీ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఎప్పుడూ కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా మాట్లాడే బీజేపీ, ఇప్పుడు పొత్తు పెట్టుకోవడాన్ని శివసేన ఎమ్మెల్యే బాలాజీ కినికార్ ప్రశ్నించారు. ఇది తమకు వెన్నుపోటు పొడవడమేనని విమర్శించారు. అయితే, ఈ విమర్శలను బీజేపీ ఉపాధ్యక్షుడు గులాబ్రావ్ కరంజుల్ పాటిల్ కొట్టిపారేశారు. అంబర్‌నాథ్‌లో శివసేనతో పొత్తుకు తమ పార్టీ ఎన్నో ప్రయత్నాలు చేసినా, దానినుంచి సానుకూలమైన స్పందన రాలేదన్నారు. ఈ సందర్భంగా శిందే పార్టీపై అవినీతి ఆరోపణలు చేశారు.కాంగ్రెస్, మజ్లిస్?తో ఎన్నికల్లో పొత్తు పెట్టుకున్న క్రమంలో బీజేపీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు శివసేన ఉద్ధవ్? వర్గం నేత, ఎంపీ సంజయ్ రౌత్?. బీజేపీని డబుల్? స్టాండర్డ్స్? పార్టీగా అభివర్ణించారు. కాంగ్రెస్? రహిత భారత్? కావాలని నినాదాలు ఇస్తున్న బీజేపీ తిరిగి వారితోనే ఎన్నికల కోసం పొత్తు పెట్టుకుందని ఆరోపించారు. వీర్? సావర్కర్? సిద్ధాంతంపై నమ్మకం లేని అజిత్ పవార్? పార్టీ ఎన్?సీపీతోనూ బీజేపీ పొత్తు పెట్టుకుందని విమర్శించారు.కాగా, అంతకుముందు పింప్రి- చించ్వడ్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల నేపథ్యంలో విడిపోయిన పవార్ కుటుంబం మళ్లీ ఒక్కటైంది. ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ నేతృత్వంలోని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ), తన బంధువు శరద్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీ (ఎస్పీ)తో కలిసి ఎన్నికల్లో పోటీ చేయనుంది. ఈ మేరకు అజిత్ పవార్ అధికారికంగా ప్రకటించడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది.

**29 మున్సిపల్ కార్పొరేషన్లకు ఎన్నికలు**

కాగా, ముంబయి (బీఎంసీ)తో సహా 29 మున్సిపల్? కార్పొరేషన్లకు జనవరి 15న ఎన్నికలు జరగనున్నాయి. ఓబీసీ రిజర్వేషన్ల వివాదం కారణంగా, సుమారు నాలుగేళ్లుగా ఈ ఎన్నికలు పెండింగ్?లో ఉన్నాయి. అయితే, ఇటీవలె సుప్రీంకోర్టు ఈ స్థానిక సంస్థల ఎన్నికలను 2026 డిసెంబర్ 31లోగా పూర్తి చేయాలని ఆదేశించింది. అటు రిజర్వేషన్లు కూడా 50 శాతానికి మించకూడదని స్పష్టం చేయడంతో ఎన్నికలను నిర్వహిస్తున్నారు.ముంబయి (బీఎంసీ)లోని 227 వార్డులతో పాటు పుణె (పీఎంసీ)లోని 165 సీట్లకు కూడా ఎలక్షన్స్ జరగనున్నాయి. థనే, నాగ్?పుర్?, నవీ ముంబయి, నాసిక్?, కల్యాణ్?-డోంబివాలి, ఛత్రపతి శంభాజీనగర్?, కొల్హాపుర్? లాంటి మొత్తం 29 కార్పొరేషన్లకు కూడా ఎన్నికలు? నిర్వహించనున్నారు. ఈ ఎన్నికల కోసం శివసేన రెండు పార్టీలు కలిసిపోయాయి.

# భూములు ఇచ్చేవారికి రుణ మాఫీ

## -మంత్రి నారాయణ



**టి మీడియా, జనవరి7,అమరావతి**:కూటమి ప్రభుత్వం అమరావతి రాజధాని అభివృద్ధిపై ఫోకస్ పెట్టింది.. గతంలో సేకరించిన భూములతో పాటు.. ఇప్పుడు కొత్తగా మరిన్ని భూములు సేకరించేందుకు శ్రీకారం చుట్టారు.. ఇక, అమరావతి రాజధాని ప్రాంత రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీ ఊరటనిచ్చింది. ల్యాండ్ పూలింగ్ పథకంలో కొత్తగా భూములు ఇచ్చిన రైతు కుటుంబాలకు 1.5 లక్షల రూపాలయ వరకు రుణమాఫీ వర్తింపజేయనున్నట్లు మంత్రి నారాయణ ప్రకటించారు. అయితే, ఈ మాఫీ నిన్నటి వరకూ ఉన్న వ్యవసాయ రుణాలకు మాత్రమే వర్తిస్తుందని, కొత్తగా తీసుకునే రుణాలకు ఇది వర్తించదని ఆయన స్పష్టం చేశారు... అమరావతి మండలం ఎంద్రాయి గ్రామంలో ల్యాండ్ పూలింగ్ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు మంత్రి నారాయణ. ఈ సందర్భంగా గ్రామ రైతులు మంత్రి, ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కుమార్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యేతో కలిసి రైతులతో సమావేశం నిర్వహించిన మంత్రి, ల్యాండ్ పూలింగ్ వల్ల కలిగే ప్రయోజనాలు, ప్రభుత్వం చేపట్టనున్న అభివృద్ధి ప్రణాళికలపై వివరించారు. ఎంద్రాయిలో ల్యాండ్ పూలింగ్ కాంపిటెంట్ అథరిటీ కార్యాలయాన్ని మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ కుమార్, కమిషనర్ కన్నబాబు కలిసి ప్రారంభించారు. అదే రోజు 400 ఎకరాలకు చెందిన రైతులు అంగీకార పత్రాలు సమర్పించి, తమ భూములను ల్యాండ్ పూలింగ్‌కు ఇచ్చేందుకు ముందుకొచ్చారు. ఈ భూముల అంగీకార పత్రాలను రైతులు స్వయంగా మంత్రి నారాయణకు అందజేశారు. ఎంద్రాయి గ్రామంలో మొత్తం 1925 ఎకరాల భూమిని సమీకరించేందుకు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ల్యాండ్ పూలింగ్‌కు రైతులు చూపుతున్న స్పందన పట్ల మంత్రి నారాయణ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి నారాయణ కీలక వ్యాఖ్యలు చేశారు.. ల్యాండ్ పూలింగ్‌లో భూములు ఇచ్చిన ప్రతి రైతు కుటుంబానికి ?1.5 లక్షల రుణమాఫీ చేస్తాం.. ఈ మాఫీ నిన్నటి వరకు ఉన్న రుణాలకే పరిమితం అ న్నారు.. రైతులు కోరినట్లుగా కౌలు పెంపునకు సీఎం చంద్రబాబు అంగీకరించారని తెలిపారు.. భూములు సమీకరించిన మూడు నెలల్లో మాస్టర్ ప్లాన్ పూర్తి చేస్తాం అన్నారు.. ఏడాదిలోనే ఎంద్రాయిలో ఇంటర్నేషనల్ స్పోర్ట్ సిటీ నిర్మాణం ప్రారంభిస్తాం.. ఇచ్చిన మాట ప్రకారం ఖచ్చితంగా అభివృద్ధి చేసి చూపిస్తాం అని స్పష్టం చేశారు.. ఎంద్రాయిలో ప్రతిపాదిత ఇంటర్నేషనల్ స్పోర్ట్ సిటీ ప్రాజెక్ట్ అమరావతి భవిష్యత్తు అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా యువతకు క్రీడా అవకాశాలు, ఉపాధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి పెద్దఎత్తున జరుగుతుందని వివరించారు. ఇక, ల్యాండ్ పూలింగ్‌లో భాగంగా రైతులు ఇచ్చిన భూముల రిజిస్ట్రేషన్, పరిహారం, కౌలు చెల్లింపుల ప్రక్రియను పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు మంత్రి నారాయణ.

## చట్టాలను ఉల్లంఘిస్తే సాగనంపుతాం

అమెరికాకు వెళ్లాలి అనుకునే భారతీయ విద్యార్థులను పునరాలోచనలో పడేస్తున్నాయి. కొందరు అమెరికాకు ప్రత్యామ్నాయంగా ఇతర దేశాల్లోని యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థల వైపు చూస్తున్నారు.

**స్టూడెంట్ వీసాలపైనా ఎక్స్‌ట్రా బాదుడు**

'వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్ చట్టం'పై 2025 జులై 4న అమెరికా ప్రెసిడెంట్ ట్రంప్ సంతకం చేశారు. అమెరికా పన్ను చట్టాలు, ప్రభుత్వ వ్యయ విధానాలలో మార్పులు చేయడమే ఈ బిల్లు ప్రధాన లక్ష్యం. ఈ చట్టం వల్ల రూ.21,463 విలువ చేసే 'వీసా ఇంటిగ్రిటీ ఫీజు' అమల్లోకి వచ్చింది. ఫామ్ ఐ-94 కోసం తప్పనిసరిగా రూ.2,060 ఛార్జీని చెల్లించాలనే నిబంధనను తీసుకొచ్చారు. అమెరికాలోని విదేశీయుల కదలికలను ట్రాక్ చేసేందుకు సంబంధించిన డాక్యుమెంట్ ఐ-94. విదేశీ విద్య కేటగిరీలోని ఎఫ్ (అకడమిక్), ఎం (ఒకేషనల్), జే (ఎక్స్ఛేంజ్) వీసాలు తీసుకునే వారూ ఈ ఛార్జీలను తప్పకుండా చెల్లించాల్సి ఉంటుంది. తద్వారా అమెరికా ఖజానా నిండనుంది. ట్రంప్ సర్కారు కోరుకుంటోంది కూడా అదే. ఈవిధంగా జమయ్యే డబ్బుతో అమెరికన్ల కోసం పలు సంక్షమ పథకాలను అమెరికా ప్రభుత్వం ప్లాన్ చేసింది. 'ట్రంప్ అకౌంట్ల' పేరుతో అమెరికాలోని బాలల కోసం పన్ను మినహాయింపు కలిగిన పొదుపు ఖాతాలను మంజూరు చేస్తారు. ఆ ఖాతాలలో అమెరికా ప్రభుత్వం రూ.90వేలను (1000 డాలర్లు) జమ చేస్తుంది. 2025 నుంచి 2028 మధ్య జన్మించే బాలలకే ఈ స్కీం వర్తిస్తుంది. పిల్లలు కలిగిన అమెరికన్ల కుటుంబాలకు ఏటా 'ఛైల్డ్ ట్యాక్స్ క్రెడిట్ల'ను చెల్లిస్తుంటారు. ఇకపై ఒక్కో పిల్లవాడికి రూ.1.97 లక్షలు (2,200 డాలర్లు) చొప్పున చెల్లిస్తారు.

**అమెరికాకు విదేశీ విద్యార్థుల తాకిడి డౌన్**

సాధారణంగానైతే ఏటా ఆగస్టులో అమెరికాలోకి అడుగుపెట్టే విదేశీ విద్యార్థుల సంఖ్య భారీగా పెరిగిపోతుంటుంది. కానీ ట్రంప్ సర్కారు కఠిన విధానాల కారణంగా 2024 ఆగస్టుతో పోలిస్తే 2025 ఆగస్టులో అగ్రరాజ్యానికి విదేశీ విద్యార్థుల తాకిడి 19 శాతం తగ్గిపోయింది. 2025 ఆగస్టులో అమెరికాకు కేవలం 3.13 లక్షల మంది విదేశీ విద్యార్థులే వెళ్లారు. 2025 జూన్, జులై నెలల్లోనూ అక్కడికి వెళ్లిన విదేశీ విద్యార్థుల సంఖ్య డౌన్ అయింది. మొత్తం మీద 2025 సంవత్సరంలో అమెరికాకు విదేశీ విద్యార్థుల తాకిడి దాదాపు 17 శాతం తగ్గింది.

# సంక్రాంతికి 6,431 స్పెషల్ బస్సులు

## - 50 శాతం అదనపు ఛార్జీలు




**టి మీడియా, జనవరి7,హైదరాబాద్ బ్యూరో:** సంక్రాంతి పండుగ రద్దీ నేపథ్యంలో 6,431 ప్రత్యేక బస్సుల నడపనున్నట్టు తెలంగాణరాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఓ ప్రకటనలో వెల్లడించింది. ఈ నెల 9, 10, 12, 13, 18, 19 తేదీల్లో స్పెషల్ బస్సులు నడుస్తాయని పేర్కొంది. ప్రత్యేక బస్సుల్లో 50శాతం అదనపు ఛార్జీలు వసూలు చేయనున్నట్టు తెలంగాణ ఆర్టీసీ అధికారులు తెలిపారు. ఉప్పల్ క్రాస్ రోడ్, ఎంజీబీఎస్, జేబీఎస్, ఆరాంఘర్, ఎల్బీనగర్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి నుంచి ప్రత్యేక బస్సులు నడుస్తాయని వివరించారు.

ఇబ్బందులు కలగకుండా ఉండేందుకే సంక్రాంతికి నడిపే పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, సిటీ ఆర్డినరి, మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు రవాణా సదుపాయం యథవిధిగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు స్పష్టం చేశారు. ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణా పరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోంది. తిరుగు ప్రయాణంలో స్పెషల్ బస్సుల్లో ప్రయాణికుల రద్దీ అంతగా ఉండదని భావించి రద్దీ ఉన్న రూట్లలో ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఖాళీ బస్సులను త్వరతగతిన రద్దీ ఉన్న నగర ప్రాంతాలకు తీసుకువస్తుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని ఆయా రూట్లకు అధికారులు కేటాయిస్తారు.

2003 జీవో ప్రకారం అమలు చేస్తున్న ఆర్టీసీ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చులు, నిర్వహణ మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నంబర్ 16ను అప్పటి ప్రభుత్వం జారీ చేసింది. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో 1.5 శాతం వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటు సంస్థకు ఉంది. రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం ప్రతి ప్రధాన పండుగకు ప్రత్యేక బస్సుల్లో 1.5 శాతం వరకు టికెట్ ధరలను అప్పటి నుంచి అమలు చేస్తుంది. అంటే దీని ప్రకారం రూ.100 టికెట్?ను రూ.150కి పెంచుతారన్నమాట. టీజీఎస్ఆర్టీసీ ఏర్పడిన అనంతరం ప్రతి ప్రధాన పండుగకు దీన్ని అమలు చేస్తోంది. స్పెషల్ బస్సులు మినహా సాధారణంగా నడిచే ఆర్టీసీ బస్సుల్లో మామూలుగా ఉండే ఛార్జీలే వర్తిస్తాయి. టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో ముందస్తు రిజర్వేషన్ కోసం ఝఝ.ఞ్రంతీ.ఎబం.అఅ అనే వెబ్?సైట్?లో బుకింగ్ చేసుకోవాలని అధికారులు తెలిపారు.

ప్రయాణికులకు ఏర్పాట్లు

హైదరాబాద్‌లో ప్రయాణికులతో అత్యంత రద్దీ ప్రాంతాలైన ఎంజీబీఎస్, జేబీఎస్, ఉప్పల్ క్రాస్ రోడ్స్, కేపీహెచ్‌బీ, బోయిన్‌పల్లి, గచ్చిబౌలి, ఆరాంఘర్, ఎల్బీనగర్ క్రాస్ రోడ్స్ తదితర ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. ఆయా ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం షామియానాలు, కుర్చీలు, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సదుపాయం, మొబైల్ టాయిలెట్లను ఏర్పాటుచేస్తామని ఆర్టీసీ తెలిపింది. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సంబంధించిన పూర్తి వివరాల కోసం ఆర్టీసీ కాల్‌సెంటర్ నంబర్లు 040-69440000, 040-23450033లలో సంప్రదించాలని యాజమాన్యం సూచించింది.

**సంక్రాంతికి పలు రైళ్లు సర్వీసులు :** సంక్రాంతి పండుగ నేపథ్యంలో రైల్వే ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని దక్షిణ మధ్య రైల్వే అధికారులు అదనంగా ప్రత్యేక రైళ్లను కేటాయించారు. ఖమ్మం రైల్వే స్టేషన్? మీదుగా 11 ప్రత్యేక సర్వీసులను నడపనున్నట్లు రైల్వే చీఫ్? కమర్షియల్? ఇన్?స్పెక్టర్? డి.రాజగోపాల్? పేర్కొన్నారు. జనవరి 9న ప్రారంభమై ఈ నెల 25వ తేదీ వరకు ఈ సర్వీసులు నడుస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే ఈ రైళ్లకు సంబంధించి టికెట్? రిజర్వేషన్లు ప్రారంభించారని, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులకు సూచించారు. వివరాలకు రైల్వేస్టేషన్?లోని ఎంక్వైరీ కౌంటర్?ను సంప్రదించాలని తెలిపారు.

# నదిజలాలపై

బాగా వెడల్పు చేశామని, పోలవరం నీటితో అనకాపల్లి, విశాఖ జిల్లాలను సస్యశ్యామలం చేస్తామని వెల్లడించారు. పోలవరం ప్రాజెక్టు ఏపీకి వరం - జీవనాడి అని సీఎం కొనియాడారు.

**హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ**

**పట్టిసీమ** ఎత్తిపోతలను ఏడాది వ్యవధిలో పూర్తి చేశామని ఈ పట్టిసీమ వల్ల కృష్ణా డెల్టాలో సమయానికి పంటలు వేయగలిగామని సీఎం అన్నారు. శ్రీశైలంలో నీళ్ల పొదుపు చేసి రాయలసీమకు నీరివ్వగలిగామని అలానే రాయలసీమలో గొల్లపల్లి కట్టి కియా మోటార్స్ తెచ్చామని చెప్పారు. పండ్లతోటలు ఎక్కువ పండుతున్న రాష్టంగా మనం మారామని హర్షం వ్యక్తం చేశారు. రాయలసీమను హార్టీకల్చర్ హబ్‌గా మారుస్తున్నట్లు వెల్లడించారు. గతంలో ప్రతి సోమవారం రోజు పోలవరంపై సమీక్ష చేశనని సీఎం చంద్రబాబు అన్నారు.ఆ పనుల వల్లే అనుకూలంగా హైదరాబాద్?: రాజకీయాలు చేయవద్దని తెలంగాణను కోరుతున్నానని సీఎం చెప్పారు. దేవాదుల, కల్వకుర్తి నేనే ప్రారంభించనని ఆర్డీఎస్‌లో నీళ్లు రాకుంటే జూరాల నుంచి నీళ్లు తెచ్చి మహబూబ్‌నగర్‌కు ఇచ్చామని వెల్లడించారు. గతంలో హైదరాబాద్‌లో వారానికి ఒకసారి నీరు వచ్చేవి. సాగర్ నుంచి నీళ్లు తెచ్చి హైదరాబాద్‌కు ఇచ్చామని అన్నారు. మేం చేసిన పనుల వల్ల హైదరాబాద్ అన్నింటికీ అనుకూలంగా ఉందని, ప్రస్తుతం దేశంలోనే అత్యంత జీవన అనుకూల నగరంగా హైదరాబాద్ మారిందని స్పష్టం చేశారు. గోదావరి నదిలో పుష్కలంగా నీళ్లు ఉన్నాయని, అలాంటిది పోలవరానికి అభ్యంతరం చెప్పడం సరికాదని చెప్పారు. మిగిలిన నీళ్లు ఎవరైనా వాడుకోవచ్చని పోటీపడి మాట్లాడటం సరికాదు. అక్కడి ప్రజలు కూడా ఆలోచించాలని చంద్రబాబు కోరారు.

## కాకా విగ్రహ ఏర్పాటుకు అనుమతివ్వండి.


**టీ మీడియా, జనవరి 7, పెద్దపల్లి :**మాజీ కేంద్రమంత్రి, దివంగత నేత కాకా వెంకటస్వామి విగ్రహాన్ని పెద్దపల్లిలోని సుభాష్ నగర్ వద్ద ఏర్పాటు చేయడానికి తక్షణమే అనుమతులు మంజూరు చేయాలని కోరుతూ మహనీయుల ఆశయ సాధన సంఘం నాయకులు వివిధ కుల సంఘాల ప్రతినిధులతో కలిసి బుధవారం పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాన్ని సమర్పించారు.అనంతరం వివిధ కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే గీట్ల ముకుంద రెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు.అదే స్ఫూర్తితో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా పేరొందిన కాకా వెంకటస్వామి విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం తమ బాధ్యత అని పేర్కొన్నారు.7 సార్లు ఎంపీగా, 3 సార్లు ఎమ్మెల్యేగా,3 సార్లు కేంద్ర మంత్రిగా కాకా వెంకటస్వామి బడుగు,బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.ఈ మహనీయుని విగ్రహ ఏర్పాటుకు మున్సిపల్ శాఖ వెంటనే అనుమతులు మంజూరు చేసి,కాకా ఆశయాలను సజీవంగా ఉంచాల్సిన అవసరం ఉందని వారు ఉద్ఘాటించారు. వినతిపత్రం సమర్పించిన వారిలో మహనీయుల ఆశయ సాధన సంఘం అధ్యక్షులు బొంకూరు కైలాసం,గౌడ సంఘం అధ్యక్షులు బాలసాని సతీష్ గౌడ్, బోడగుంట సంతోష్,అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడు ఆరెపల్లి రాహుల్, మున్నూరు కాపు సంఘం నాయకులు పైడ తిరుపతి,ఓదెల మండలం మాజీ వార్డు సభ్యులు అల్లం సతీష్,మాల సంఘం జిల్లా అధ్యక్షులు పాతకుల మహేష్,రెడ్డి సంఘం నాయకులు పత్తి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.



## అభివృద్ధిపై మాట్లాడే అర్హత పుట్ట మధుకు లేదు

**టి మీడియా, జనవరి7,ముత్తారం:** ముత్తారం మండల అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత పుట్ట మధుకు లేదని బుధవారం ముత్తారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాజీ జడ్పీటీసీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ తో కలిసి ఆయన మాట్లాడుతూ... రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నేతృత్వంలో మండలం అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ గా మారిందన్నారు. మంగళవారం బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కమాన్ పూర్ మాజీ జడ్పిటిసి పుట్ట మధు ముత్తారంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని మాట్లాడడం సరికాదన్నారు. గత పది ఏండ్లలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు మండలంలోని రోడ్లన్నీ ఎంతటి అధ్వాన్న పరిస్థితికి వచ్చాయో ప్రజలందరికీ తెలుసునని, ఇప్పుడు మంత్రి చోరువతో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారి, మీకు అభివృద్ధిపై మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి గ్రామం నుండి మీ మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్న సొంత గ్రామం ఓడేడు వరకు రూ. 30 కోట్లతో రోడ్డు నిర్మించామని, ఇంకా అభివృద్ధి పనులు నడుస్తున్నాయి.మీ ప్రభుత్వలో గంగాపురి నుండి ఓడేడు వరకు ఉన్న రహదారి ఇసుక లారీలతో గుంతలమయం చేసి నాశనం చేస్తే అ రహదారిని మంత్రి రూ. 60 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు చేస్తున్నామని, మచ్చుపేట గ్రామం నుండి బగుళ్ల దేవస్థానం వరకు రెండు కోట్లతో సిమెంటు రోడ్డు నిర్మించామని, దర్యాపూర్ ఆదర్శ పాఠశాలలో కోటి రూపాయలకు పైగా వెచ్చించి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తున్నమని చెప్పారు.

## రూ. లక్ష తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ అధికారులు



**టి మీడియా, జనవరి7,రంగారెడ్డి :** జిల్లాలోని నందిగామమండలానికి చెందిన ఇద్దరు మండల పరిషత్ అధికారులు, ఒక గ్రామ పంచాయతీ కార్యదర్శి లంచం తీసుకుంటూ ఏసీబీ కి పట్టుబడ్డారు. మండలానికి చెందిన బాధితుడు ఒకరు నాలుగు ఇండ్ల నిర్మాణం కోసం ఏదులపల్లి పంచాయతీ కార్యదర్శి అవుల చిన్నయ్యను సంప్రదించాడు.కార్యదర్శి ఎంపీవో వైద్యవత్ తేజ్ సింగ్) , ఎంపీడీవో పొన్న సుమతి తో చర్చలు జరిపి రెండున్నర లక్షలు బాధితుడి నుంచి డిమాండ్ చేశారు. ముందుగా లక్షన్నర ఇవ్వాలని డిమాండ్ చేసిన మేరకు బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు.బుధవారం ముగ్గురు లక్ష రూపాయలు లంచం తీసుకుంటుండగా క్కడే మాటువేసిన అధికారులు ముగ్గురిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వారిపై కేసు నమోదు, అరెస్టు చేసి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచినట్లు ఏసీబీ అధికారులు తెలిపారు.